నవరసాల్లో
శృంగారానిది
మొదటి స్థానం!
ఈ చరాచర
సృష్టి అంతా
శృంగార
రసాధిదేవత
వరప్రసాదం.
మన దైనందిన
జీవితంతో
విడదీయ లేని
బంధంగల
శృంగార రసాన్ని
ఆ గౌరవంతోనే
చూడాలిగానీ
మలినం
ఆపాదించ
కూడదు.
అలసి సొలసి
ఇల్లు చేరిన
పతితలకో
పన్నీటి జల్లు!

# అనైతికం

**– సూరేపల్లి విజయ**

''అమ్మాయిని చూడడానికి వైజాగ్ నుండి పెళ్లివాళ్లొస్తున్నారు. రెండురకాల స్వీట్స్, రెండురకాల హాట్స్ చేసి పెట్టు'' పరంధామయ్య హడావుడిగా చెప్పాడు, పెళ్లిళ్ల పేరయ్య వచ్చి పెళ్లిచూపులకు వైజాగ్ నుండి వస్తున్నారని చెప్పాక.

భర్తవంక జాలిగా చూసి ''హోటల్ నుండి తెప్పించి పెట్టు అనాల్సింది చేసి పెట్టు అంటున్నారు'' సరిదిద్దుతూ అంది.

అంత ఆదుర్దాలోనూ భార్య మాటలకు నవ్వాడు. ముప్పయ్యేళ్లు తనతో కష్టాలు, సుఖాలు, కన్నీళ్లు సమానంగా పంచుకుంటోంది. బాధ కలిగించే విషయాన్ని నవ్వుతూ చెప్పగలదు.

''అవునవును. ఓ రెండువందలు పక్కింటి నానిగాడికిచ్చి పంపు. స్వీట్స్, హాట్స్ తెస్తాడు'' అని ''అన్నట్లు అమ్మాయి ఎక్కడ? సాయంత్రం ఎక్కడికీ వెళ్లవద్దని చెప్పు'' అంటూ వరండాలోకి వెళ్లాడు.

లోపల గదిలో కూచుని తల్లిదండ్రుల మాటలువిన్న ప్రమద్వర అనుకుంది 'పదహారు... ఇది తన పదహారవ పెళ్లి చూపుల ప్రహసనం. అవును... పెళ్లిచూపులు ప్రహసనంలా తయారయింది తనకు' ఓ నిట్టూర్పు విడిచి షెల్ఫ్‌లో వున్న పుస్తకం తీసి చదువుకోసాగింది. 'మ్యారేజెస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్' అన్న పుస్తకం అది.

★★★

పెళ్లిచూపుల ప్రహసనం మొదలయింది.

అడిగేవాళ్లకు చెప్పేవాళ్లు లోకువ. ముప్పయ్యేళ్ల సర్వీసు కోసం ముప్పయ్యేళ్లు జీతం, గీతం ఇచ్చేందుకు చేసే ఇంటర్వ్యూలా కలసి జీవితాంతం వుండే కాబోయే భార్యకు ఇంటర్వ్యూ.

''నీ పేరేమిటమ్మాయ్?'' పెళ్లికొడుకు తల్లి ప్రశ్న.

''ప్రమద్వర'' తల వంచుకుని చెప్పింది.

''తలెత్తి అబ్బాయిని చూడమ్మా'' అబ్బాయి తాలూకు అక్కగారు ఓ సలహా విసిరింది.

తలెత్తి చూసింది ప్రమద్వర.

తననే గుచ్చి గుచ్చి చూస్తున్న పెళ్లికొడుకుని చూసి మళ్లీ తల దించుకుంది.

చదువు, వయసు, ఎత్తు ఇత్యాది లక్ష యక్ష ప్రశ్నలు పూర్తయ్యాయి.

''సరే అన్నయ్యగారూ! మాకు మొహమాటాలు, నాన్చుడాలు తెలియవు. విషయానికి వద్దాం. అమ్మాయి బాగానే ఉంది. డ్యాన్స్ రాదంటున్నారు. సంగీతం నేర్పించలేదంటున్నారు. పోనీ ఉద్యోగం ఏమైనా ఇప్పించగలరా అంటే అదీ





చేయలేనంటున్నారు. పైగా ముగ్గురు కూతుళ్ల పెళ్లిళ్లు చేసి బక్కచిక్కిపోయారు. కట్నంగా లక్ష రొక్కంగా ఇవ్వండి. మిగతా లాంఛనాలు మామూలే. అదీ మా అబ్బాయి నా చెవిలో జోరీగలా అమ్మాయి బావుందని అంటున్నాడు కాబట్టి'' నిష్కర్షగా చెప్పేసింది తన జడ్జిమెంట్ వాదోపవాదాలు లేకుండానే.

★★★

''చెప్పండి ఏం చేద్దామనుకుంటున్నారు? పిఎఫ్, గ్రాట్యుటీ, పొలాలు అన్నీ ముగ్గురమ్మాయిలకు సరిపోయాయి. ఈ ఇంటిమీద అప్పు కూడా చేసారు. మళ్లీ ఆ మార్వాడీ అప్పు ఇస్తాడన్న నమ్మకంలేదు'' భర్త మౌనాన్ని చూసి అతని భుజంమీద చెయ్యివేసి అడిగింది అనునయంగా వైదేహి.

''చేయాలి వైదేహి. ఏదో ఒకటి చేయాలి. దాంతో మన బాధ్యత తీరిపోతుంది. మనం ఏ చెట్టుకిందో బ్రతికేయవచ్చు'' వైదేహి భుజంమీద తల వాల్చి అన్నాడు. ఆ క్షణం అతను ఆమె పొత్తిళ్లలోని బిడ్డే అయ్యాడు.

ఈ సంభాషణంతా ప్రమద్వర చెవిన పడుతూనే ఉంది.

★★★

''వైదేహీ! ఆ మార్వాడీ ఒప్పుకున్నాడు. ముందు డెబ్బయికి మించి ఇవ్వనన్నాడు. అతికష్టంమీమ్మద లక్షకు ఒప్పించాను'' సంతోషంగా చెప్పుకుపోతున్నాడు.

''లక్షకు ఒప్పుకోవడమేమిటండీ?'' అర్థం కాక అడిగింది వైదేహి.

''అదే... ఈ ఇల్లు మొత్తంగా అతనికి అమ్మేశాను. ఇదివరకు మనకిచ్చిన డబ్బుపోను లక్ష చేతికి వస్తుంది''

''అంటే ఈ ఇల్లు అమ్మేసారా?''


''వైదేహీ! ఇల్లు అమ్మకపోతే మనమ్మాయికి అబ్బాయిని కొనివ్వలేము. అయినా ఎందుకలా బాధపడతావు. ఊరి చివర కొత్తగా ఓ కాలనీ పడుతుంది. అక్కడ అద్దెలు చాలా చవక. అమ్మాయి పెళ్లవగానే మనం అక్కడికి వెళ్దాం''

ఇద్దరి మధ్య మాటలు లేవు. భారమైన నిశ్శబ్దం తప్ప.

★★★

చివరిక్షణంలో మళ్లీ పేచీ.

ఆడబిడ్డ తనకు ఓ పాతికవేలు లాంఛనంగా ఇస్తే తప్ప కుదరదంది. పెళ్లికొడుకు తల్లి ఆ విషయం పట్టుబట్టింది. పెళ్లికొడుకు తాళి కట్టాలా? వద్దా తేల్చుకోండి అన్నట్టున్నాడు.




పరంధామయ్య వైదేహి విషాదవదనాలతో వున్నారు. పరంధామయ్య గుండె పట్టుకున్నాడు. హార్ట్ ఎటాక్. కోలుకునే సరికి రెండురోజులు పట్టింది.

ఆలోచించసాగింది ప్రమద్వర.

ఆ డబ్బులు లేకపోతే తన పెళ్లికాదు. అయినా తనకు బాధలేదు. కానీ ఈ విషయాన్ని తల్లిదండ్రులు జీర్ణించుకోలేరు. వయసొచ్చాక అమ్మాయికి పెళ్లే జీవన్మరణ సమస్య అయితే ఓ ఆడపిల్ల జీవన్మరణ సమస్య ఖరీదు ఇప్పుడు పాతికవేలు.''

ప్రమద్వరకు మహీధర్ గుర్తుకొచ్చాడు.

★★★

ప్రమద్వరకు వాళ్లు కోరిన లక్ష రూపాయల కట్నంతో ఇరవై అయిదువేల రూపాయల లాంఛనాలతో పెళ్లి ఘనంగా జరిగింది. పాతికవేలు తల్లిదండ్రులకు తెలియకుండా ప్రమద్వర ఆడబిడ్డకిచ్చి ఆ విషయం తనవాళ్లకు తెలియకూడదని వేడుకుంది.

★★★

ఆ రోజే మొదటి రాత్రి.

పడగ్గదే వాళ్లిద్దరి తొలి శృంగార సమరానికి క్షేత్రమైంది. గెలుపు ఓటములతో ప్రమేయం లేకుండా యుద్ధరంగంలో దూకడానికి సర్వం సన్నద్ధమైంది.

అతను పడగ్గది తలుపు మూసాడు. కానీ ఆమె తన మనసు తలుపులు ఇంకా తెరువలేదు. నిలువెత్తు సౌందర్యాన్ని ఆక్రమించుకోవడానికి సమాయత్తమవుతున్నాడు. సూర్యాస్తమయంతో ముగిసే యుద్ధం కాదది. సూర్యాస్తమయంతో మొదలయ్యే శృంగార సమరం.

ప్రమద్వర తల కిందకి వాల్చింది.

అతను దగ్గరకు వచ్చి ఆమెను వెనక్కి తోశాడు. ఆమె భీతాహరిణి అయింది. అతను మృగమే అయ్యాడు. ఆబగా, ఆత్రంగా ఆమె ఒంటిమీదనున్న ఆచ్ఛాదనలు తొలగిస్తున్నాడు.

ఆమె నిశ్చల చిత్రమే అయింది. చిత్తర్వులా మిగిలింది. శోకంలా మారింది.

ఒక్కొక్కటీ... ఒక్కొక్కటీ ఆమె నుండి విడివడ్డాయి. అతని కళ్లముందు మెరుపు. ఆ మెరుపులో ఆమె అందం అతని ముందు నిలబడినట్టు.

విశాలమైన నుదురు, కొనదేరిన ముక్కు, సున్నలా వున్న నోరు, తాంబూలం వేసుకున్నట్లు ఎరుపెక్కినట్లుండే పెదాలు, ఉచ్ఛ్వాస నిస్వాసాలను నియంత్రించగల ఆమె ఎద భాగాలు అతన్ని నిశ్చేష్టుడ్ని చేసాయి. అలా అలా అతని కళ్లు ఒక్కో అణువును స్పృశిస్తూ పరామర్శిస్తూ వస్తుంటే అతని శరీరం స్వేదభరితమైంది.

అతను రెచ్చిపోతున్నాడు.

అందం, ఈ ఒంపుసొంపులు, ఈ శరీరం తనది. తన స్వంతమే. అతను ఆమె మనసు గురించి ఆలోచించడంలేదు.

ఆమె శరీరంతో అతని ఉన్మాద క్రీడ మొదలైంది. మొదటి రాత్రి తన మనసు విప్పి ఆమె మనసు గదిలోకి తొంగి చూస్తే ఆ గదిలో చెల్లాచెదురైన ఆమె సుందర స్వప్నాలు, ముక్కలైన ఆమె ఆశల శిథిలాలు కనిపించేవి.

అతను కళ్లు తెరిచి ఆమె కళ్లల్లోకి చూస్తే ఆ కన్రెప్పల మధ్య మెరిసే కన్నీటి మేఘాలు కనిపించేవి.

క్షణాలు కరిగిపోతూనే వున్నాయి.

## A జోక్స్

### పోలికలు

''మన వంటోడికీ ఆ ఎదురింటి సుందరంగాడి పోలికలొచ్చాయేంటి?!'' అనుమానంగా అడిగాడు భర్త.

''ఆ మాటకొస్తే మన పనిమనిషి రంగి కొడుకు అచ్చు గుద్దినట్టు మీలాగే వుంటాడు.. మరి నేనెప్పుడయినా మిమ్మల్ని నిలదీసి అడిగానా?'' అంది భార్య.

-పి.వి.సుజాతారాయుడు (జె.జె.నగర్)

★★★

### జాగ్రత్త

''చందూ! నాకిప్పుడు రెండో నెల'' చెప్పింది బాలాకుమారి ప్రియుడితో.

''అసంభవం! నేను ఎప్పటికప్పుడు సురక్షితమైన పద్ధతులు పాటిస్తూనే వున్నాముగా!'' అన్నాడు చందు.

''నిజమే. కానీ నువ్వు తీసుకున్నంత జాగ్రత్త ఆ వంశీ తీసుకోలేదు మరి!'' నోరు జారి అసలు విషయం విప్పింది బాలాకుమారి.

-ఎ.యం.ఆర్ (ఇబ్రహీంపట్నం)

★★★

ఒక్కసారిగా అతను ఆమెనుండి విడివడ్డాడు.

తన పని అయిందన్నట్లు అటువైపు తిరిగి పడుకున్నాడు.

ఆ క్షణాన ఆమె కేవలం శయనేషు రంభ మాత్రమే అయ్యింది. ఉత్తర దక్షిణ ధృవాల్లా ఆమె, అతను.

కన్నీళ్లు రావడంలేదు ప్రమద్వరకు. అవెప్పుడో ఆమె కనుకొలకుల్లో ఇంకిపోయాయి. ఆమె ఇష్టాఇష్టాలతో, ఆమె ఫీలింగ్స్‌తో తనకే సంబంధం లేనట్టు.

భర్తవైపు చూసింది. అతను ప్రశాంతంగా నిద్రపోతున్నాడు. తనో విజయం సాధించిన ఫీలింగ్.

తన శరీరం వైపు చూసుకుంది.

తొలిరేయి తన తనువు, మనసు భర్తకు అర్పించాలి. కానీ తను చేసిందేమిటి? తను తప్పు చేసిందా? ఊహూ తనతో తప్పు చేయించాడు తన భర్త. పాతికవేల కోసం పేచీ పెట్టిన భర్త ఆ క్షణంలో గుండెనొప్పితో బాధపడ్డ తండ్రి గుర్తుకొచ్చాడు. అప్పుడే తను తప్పటడుగు వేసింది అనుకుంది. ఆమెకు మహీధర్ గుర్తుకువచ్చాడు.

**ఒక్కొక్కటీ... ఒక్కొక్కటీ ఆమె నుండి విడివడ్డాయి. అతని కళ్లముందు మెరుపు. ఆ మెరుపులో ఆమె అందం అతని ముందు నిలబడినట్టు. విశాలమైన నుదురు, కొనదేరిన ముక్కు, నున్నలా వున్న నోరు, తాంబూలం వేసుకున్నట్లు ఎరుపెక్కినట్లుండే పెదాలు, ఉచ్ఛ్వాస నిశ్వాసాలను నియంత్రించగల ఆమె ఎద భాగాలు అతన్ని నిశ్చేష్టుడ్ని చేసాయి.**

★★★

బాటిల్‌లోని విస్కీని గ్లాసులో ఒంపుకుని ఐస్‌క్యూబ్స్ వేసుకుంటున్న మహీధర్ అడుగుల శబ్దం విని తలెత్తాడు. ఎదురుగా ప్రమద్వర.

నమ్మలేనట్టు ఆశ్చర్యంగా చూశాడు. తన జీవితకాలం కోరిక.

''ప్రమద్వరా... నువ్వా? రా... ఏమిటిలా?''

''నాకో పాతికవేలు కావాలి'' డైరెక్టుగా అసలు విషయంలోకి వచ్చింది.

''అలాగే వన్ మినిట్'' అంటూ బీరువా దగ్గరకు వెళ్లాడు.

''అప్పుగా'' వెనుకనుండి ప్రమద్వర అంది.

ఆగాడు మహీధర్. అతని పెదవుల మీద చిర్నవ్వు.

''నీకు తెలుసు ప్రమద్వరా... నేను అప్పుగా ఏదీ ఇవ్వను. అలాగే అయాచితంగా కూడా. డిమాండ్ అండ్ సప్లయ్. నాకు నా అవసరం వుంది. నాకు నువ్వు కావాలి. ఒకే ఒక రాత్రికి. అందుకు నువ్వెంత వెల నిర్ణయించినా ఆ వెల చెల్లించడానికి సిద్ధమే. నీ దృష్టిలో ప్రపంచం దృష్టిలో అది తప్పు కావచ్చు. బట్ నాకు నువ్వు కావాలి. నా ప్రపోజల్‌కు ఓకే అయితే చెప్పు. లేకపోతే మంచి ఫ్రెండ్స్‌లా వుందాం'' ఒక్కోమాటా వింటి నుండి సంధించిన బాణాల్లా తగిలాయామెకు.

''పోనీ నన్ను పెళ్లి చేసుకోకూడదూ?'' అడిగింది ప్రమద్వర.

ఒక్కక్షణం మౌనం వహించాడు. తర్వాత ''నిజంగా నీలాంటి అందమైన అమ్మాయి భార్యగా దొరికితే గంతే యని మగాడు వుండడు. బట్ అయామ్ సారీ. నాకు నా మరదలితో పెళ్లి సెటిలైంది. నిన్ను పెళ్లి చేసుకుంటానని భ్రమలో పెట్టి అనుభవించడం ఇష్టం వుండదు. నేనో స్టుపిడ్ విలన్‌ని'' గ్లాస్ నోటి దగ్గర పెట్టుకుని సిప్ చేస్తూ అన్నాడు.

ఆమెకు తండ్రి గుర్తుకొచ్చాడు. తన పెళ్లి కాకపోతే తరువాత జరిగే పరిణామాలు గుర్తుకొచ్చాయి. కాబోయే మొగుడు గుర్తుకొచ్చాడు. అతను అడిగిన లాంఛనాలు ఇవ్వకపోతే తన మెళ్లో తాళి కట్టడన్న నగ్నసత్యం గుర్తుకు వచ్చింది. శయనేషు రంభగా, భోజ్యేషు మాతగా, కార్యేషు దాసిగా వాడుకునే భర్త తన మెళ్లో మూడుముళ్లు వేయడానికి నిర్ణయించిన చివరి లాంఛనమూ గుర్తుకు వచ్చింది.

తప్పుచేసినా ఆ తప్పు తప్పని తెలిసినా తను తప్పని పరిస్థితుల్లో చేయాల్సిన తప్పు ఏమిటో తెలిసింది. తన జీవితానికి భార్య అనే అర్థం కల్పించడానికి ఖరీదు కట్టిన అతనికన్నా మహీధరే బెటరనిపించింది.

మహీధర్ ఎదురుగా నిలబడింది. కొంగునేల మీదకి జారవిడిచింది. ఆమెను సమీపించాడు. ఆమె జీవమున్న మైనపు బొమ్మ అయింది. ఆమెను అల్లుకుపోయాడు మహీధర్.

★★★

ప్రమద్వర ఆలోచనలో పడింది.

మరో ముసుగు లేకుండా నిజాన్ని నిర్భయంగా చెప్పి తను అందించే సుఖానికి ఖరీదు ఇచ్చిన మహీధర్ గొప్పవాడా? జీవితాంతం తన శరీరం, మనసు తన స్వంతమనుకుని తనమీద సర్వహక్కులూ పొందుతూ దానికి ఖరీదుగా కట్నం పేరుతో పీడించే తన భర్త గొప్పవాడా?

ఈ దేశంలో సగటు మధ్య తరగతి ఆడపిల్లగా పుట్టి తాళి అనే లైసెన్స్ తగిలించుకోవడానికి విధిలేని పరిస్థితి లో తన శీలాన్ని పెట్టుబడిగా పెట్టిన తను పతితురాలా?

తప్పొప్పుల మధ్య ఆమె ఓ ఆశ్చర్యార్థకం!

నైతికానైతికాల మధ్య ఆమె ఓ ప్రశ్నార్థకం?

ఈ తప్పు ఎవరిది? తనదా? భర్తదా? మహీధర్‌దా? సమాజానిదా? లేక మధ్యతరగతి వ్యవస్థదా? లేదా జీవితాంతం ఓ మగతోడు అవసరమని నమ్మిన వారిదా? ఎవరిది? నిలదీసేదెవరు?

ప్రమద్వర తెల్లవార్లూ అలా...అలా... ఆలోచిస్తూనే వుంది. జవాబులేని ప్రశ్నకు జవాబు వెదుకుతూ!

★



## సౌందర్య ఆలాపన

జూబ్లీహిల్స్ బాంబు పేలుడు సంఘటనతో సౌందర్య బాగా భయపడిపోతోందట. ఆమెకు మొదట్నుంచీ మోహన్‌బాబు అంటే ఎంతో కొంత భయం వుంది. పెదరాయుడు షూటింగ్ సమయంలో సీనియర్ నటి జయంతికి జరిగిన ట్రీట్‌మెంట్‌కి ప్రత్యక్షసాక్షి కాకపోయినా తనకా విషయం తెలుసు. అలాగే దివ్యభారతి, సాక్షిశివానంద్‌లను మోహన్‌బాబు బెదిరించడం ఆమెకు తెలిసిన సంగతే. ఏవో కొన్ని కారణాల వల్ల ఆమె పరిటాల రవి సినిమాలో నటించడానికి ఒప్పుకుంది. కానీ తీరా ఇప్పుడు ఆ చిత్రం ప్రారంభోత్సవంనాడు జరిగిన బాంబు పేలుడుతో మరింతగా భయపడిపోయింది. ఆ సినిమా షూటింగ్ సజావుగా జరుగుతుందన్న నమ్మకం ఆమెకు లేనట్టుంది. దాంతో ఆమె ''నేను ఆ చిత్రంలో నటించలేను. ఏదో ఒక విధంగా మోహన్‌బాబుని వప్పించమ''ని కొందరు తెలుగు సినీ ప్రముఖుల్ని బ్రతిమిలాడుతోందిట. ఆమె గోడు విన్న ఆ ప్రముఖులు నవ్వి ఊరుకుంటున్నారే తప్ప, ఆమెకు హామీ ఇవ్వడంలేదట. మోహన్‌బాబు సంగతేంటో వారికి మాత్రం తెలియదా ఏమిటి?

-జె.వి.బాబు